
# నవభూమి
## జిల్లా అనుబంధం
02 ఫిబ్రవరి,2025 ఆదివారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in


### కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి
# అన్యాయం

- ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు,పవన్ సాధించిందేమిటి?
- పోలవరం ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతింటున్నా కూటమి నాయకులకు పట్టదా?
- బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురండి
- వ్యవసారంగానికి ఊతమిచ్చే ప్రకటన ఏది?
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం ఫిబ్రవరి 1 : నవభూమి** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేలా నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసినా కూటమి నాయకులు మాట్లాడకపోవడం దారుణమన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడానికి ఏపీ, బీహార్ ఎంపీలే కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో బీహార్‌కు ఒకలా.. ఆంధ్రప్రదేశ్‌కు ఒకలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ఏపీకి కొత్త ప్రాజెక్టులు సాధించుకోవడంలో సీఎం చంద్రబాబు వైఫల్యం చెందారని అన్నారు. బీహార్‌లో నితీష్‌కుమార్ సారథ్యంలోని జేడీయూ, బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాదిలోనే



అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో వరాలు కురిపించారని పేర్కొన్నారు. ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సాధించింది ఏమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఏపీ ప్రయోజనాలు కాపాడాలని సూచించారు.

# మోడీ మాటల గారడీ

- పేదలకు ప్రయోజనం లేని బడ్జెట్
- పెట్టుబడిదారులకు అందలం
- అనంతపురం అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దాదా గాంధీ

**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** పెట్టుబడిదారులకు అందలం ఎక్కించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దాదా గాంధీ ఆరోపించారు.పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ గా రైతు వ్యతిరేక బడ్జెట్ గా ఉంది. మద్దతు ధరలు రుణమాఫీ ప్రస్తావన లేదు . పంటల బీమాకు నిధులు కేటాయింపు లేకపోవడం రైతులకు నిరాశ పరిచినది .అన్ని రంగాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన ఎరువుల సబ్సిడీకి నిధులు కేటాయింపు లేకపోవడం ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమాకు నిధులు కేటాయింపు కోత పెట్టడం వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి విభజన చట్టంలో చెప్పిన విధంగా నిధులు కేటాయింపు లేకపోవడం ప్రధానంగా అనంతపురం జిల్లాకు హార్టికల్చర్ హబ్ కు నిధులు కేటాయింపులు లేవు. డ్రిప్ స్పింకర్లు వ్యవసాయ ఉపకరణాలపై పై జీఎస్టీ తగ్గించలేదు పంట రుణాలు కిసాన్ క్రెడిట్ కార్డు లు ద్వారా ఇచ్చే పంట రుణాలు 3లక్షల నుండి 5లక్షలకు పెంచుతున్నాం అని చెప్పిన రైతులకు ప్రయోజనం ఉండదు. ప్రభుత్వం రైతులను మభ్యపెట్టే మాటలు చేస్తోంది. తృణధాన్యాలను ప్రోత్సహిస్తాం ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం గోడౌన్స్ నిర్మించడానికి నిధులు కేటాయిస్తామని చెబుతూ నే ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధికి నిధులు కోతపెట్టడం అంటే రైతులకు ఏమాత్రం ఆదుకునే పరిస్థితిలో ఈ బడ్జెట్ లేదు కావున ఏదైతే 500 రైతు సంఘాలు కోరుతున్న విధంగా %జ%2o 50 ఆధారంగా మద్దతు ధరల చట్టం రుణమాఫీ చట్టం చేయాలి పంటల పెట్టుబడి ఖర్చులు తగ్గించుట ఎలాంటి చర్యలు తీసుకోలేదు పిఎం కిసాన్ పంటల బీమాను సవరణ చేసి ఉచిత పంటలు భీమాఅమలు చేసి రైతులను ఆదుకోవడానికి శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సవరణ చేసి ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి కింద ఇస్తున్న 6000 రూపాయలను కనీసం ఎకరాకు పదివేల రూపాయలు 10 ఎకరాల వరకు ఇచ్చే విధంగా బడ్జెట్ సవరించి రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జ్ ట్ లో నిధులు కేటాయింపు లేకపోవడం పై రాష్ట ప్రభుత్వం కూడా నిధులు కేటాయింపు లేక పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలీ అని ఏపీసీసీ మైనారిటీ అధ్యక్షులు దాదా గాంధీ ఎన్డీఏ కూటమిని డిమాండ్ చేశారు.



### మోడీ చిత్రపటానికి
# పాలాభిషేకం

- కేంద్ర బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టు నిమిత్తం రూ.12 వేల కోట్లు
- ఆనందం వ్యక్తపరుస్తున్న కూటమి నాయకులు




**కుకునూరు (నవభూమి) :-** పోలవరం ప్రాజెక్టు నిమిత్తం కేంద్రం బడ్జెట్లో నరేంద్రమోడీ గారు 12 వేల కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రాన్ని ఒప్పించి బడ్జెట్లో పెట్టించడం జరిగినది.దీనిని పురస్కరించుకొని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో టిడిపి,జనసేన నాయకులు మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో పోలవరం నిమిత్తం 12వేల కోట్ల ప్రవేశపెట్టడం చాలా ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు.అదే విధంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని కూటమి నాయకులు కోరుకుంటున్నారని తెలిపారు. ఇటీవల నందన్ 41 తాండూరు లెవెల్ లో ఉన్నటువంటి ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ డబ్బులు పడ్డాయి అని డబ్బులు పడనివారు ఆందోళన చెందవద్దని వారికి కూడా త్వరలోనే డబ్బులు పడతాయని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో జగన్ హయాంలో అందరు చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఇక ముందు ముందు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తూము వెంకన్న,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కరి వెంకట రామారావుగారు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాళ్ళ సాంబశివరావు,రామాచారి,ఇందుకూరి కృష్ణార్జున రావు,తెలుగుదేశం మహిళా కార్యకర్త భాగ్యలక్ష్మి,వాడపల్లి లక్ష్మాచారి,జనసేన నాయకులు కిరణ్,కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది.



### ఐసిడిఎస్‌పిడి ఆధ్వర్యంలో
# సమీక్ష సమావేశం

## కేంద్రంలో భాజపాతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

### మండల బిజెపి అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్




**దెందులూరు ఫిబ్రవరి 1 నవభూమి** పోలవరం నిర్మాణ వ్యయ సవరణకు కేంద్రం ఆమోదం రూ. 30,436.95 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపిందని 41.15 మీటర్ల ఎత్తులో నీటి నిల్వకు కేంద్రం ఆమోదించిందని దెందులూరు మండలం భాజాపా అధ్యక్షుడు మండూరు బుజ్జి గోపాల్ అన్నారు.పోలవరానికి గత బడ్జెట్‌లో రూ. 12,157కోట్లు కేటాయింపుఇంకా పెండింగ్‌లోనే రూ. 12,157 కోట్ల నిధులు ఎం ఎస్ ఎం ఈ రుణాలు 5 కోట్ల నుండి 10 కోట్లకు పెంపు.స్టార్ట్ అప్ ల కు 10 కోట్ల నుంచి 20 కోట్లకు పెంపు.బొమ్మల తయారికి ప్రత్యేక పథకము.ఎగుమతుల కు 40 శాతము వరకు ఎమ్ ఎస్ ఎం ఈ లకు భాగస్వామ్యం.వచ్చే 5 సం రం ల లో ఏం ఏస్ ఏం ఈ లకు 1.5 లక్షల కోట్ల.27 రంగాల లో స్టార్ట్ అప్ లో కు ప్రత్యేక కార్యాచరణ.ఎన్డీఏ కూటమి తో రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు.ప్రధాని శ్రీ మోదికి ప్రత్యేక అభినందనలు తెలియ చేస్తున్నమాని దెందులూరు మండలం భాజాపా అధ్యక్షుడు మండూరు బుజ్జి గోపాల్ హర్షం వ్యక్తంచేశారు

## అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట కోసం జిల్లాలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలలో ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు.ఆయా సి.ఐ లు/ ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు గ్రామాలకు వెళ్లి పాత కేసుల్లోని నేరస్తులు, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల ఇళ్లు, పరిసరాలలో క్షుణ్ణంగా తనిఖీలు.గంజాయి, తదితర మత్తు పదార్థాలు, అక్రమ మద్యం కోసం ఇళ్లతో పాటు దుకాణాలు, పాడు బడిన ఇళ్లు, తోటలు, కల్లం దొడ్లు, తదితర ప్రదేశాలలో విస్తృతంగా సోదాలు...ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్.. పోలీస్ స్టేషన్ లకు తరలింపు.గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ ప్రజలతో సమావేశమయ్యారు. చెడు నడత కల్గిన వారిని సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా... ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలు తావులేదని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని.. రౌడీ షీట్లు...చెడు ప్రవర్తన కల్గిన వ్యక్తులు పాత పంథా వదలాలని సూచించారు..

## బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి కంప్యూటర్ వితరణ

**బాపట్ల – నవభూమి :** బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి ఎమ్మెస్ సాఫ్ట్వేర్ అధినేత ఎం.ఎస్. సాఫ్ట్వేర్ శేషు కృష్ణ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా కంప్యూటర్‌ను అసోసియేషన్ సభ్యులకి అందజేశారు.



## ఐసిడిఎస్‌పిడి ఆధ్వర్యంలో

# సమీక్ష సమావేశం

**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాకు సంబంధించిన పీఎం కేర్ లబ్ధిదారులకు నేషనల్ చైల్డ్ రైట్స్ కమిషన్ ఉత్తర్వుల మేరకు , జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి ప్రాజెక్ట్ డైరెక్టర్ వనజ అక్కమ్మ అధ్యక్షతన ఐసిడిఎస్ పిడి ఆఫీసు నందు సమావేశం ఏర్పాటు చేయడమైనది. రెండు జిల్లాలకు సంబంధించిన 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి లబ్ధిదారులైన అమ్మాయిలు ,అబ్బాయిలకు ఖరీర్ గైడెన్స్ స్కిల్ డెవలప్మెంట్ అవకాశాల పైన ఒక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది గంగాధర్ కరీముల్లా వారి ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగినది .పిల్లల యొక్క విద్య అర్హతలను బట్టి వారి ప్రాంతంలో ఎలాంటి నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందుబాటులో ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారని తెలియ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకతను ప్రభుత్వం వారు అందించిన లబ్ధి యొక్క ఉద్దేశంలో తెలియపరచడం జరిగినది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి మాట్లాడుతూ విద్యతోపాటు ఉపాధిని కల్పించే నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవాలని ఎట్టి పరిస్థితులలో చదువు మధ్యలో ఆపకూడదని ప్రభుత్వం ప్రతి ఒక్కరూ చదువును కొనసాగించాలని ఇలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం వీరికి అండగా ఉంటుందని



తెలియపరిచారు.రెండు జిల్లాల జిల్లా బాలల పరిరక్షణ అధికారులు అయినటువంటి మంజునాథ్, మహేష్ ఈ పిల్లల కోసం విభాగం నుండి అందిస్తున్నటువంటి కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల సంరక్షణ అధికారులు ఇన్స్టిట్యూషనల్ కేర్, నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ అధికారులు అయినా వెంకటేశ్వరి, నాగలక్ష్మి చంద్రకళ మురళీధర్ వసంత లక్ష్మి ఇంకా పిఎం కేర్ నుండి లబ్ధి పొందినటువంటి పిల్లలు పిల్లల గార్డెన్స్ 18 సంవత్సరాలు దాటి చదువు డ్రాప్ అయినటువంటి పిల్లలు పాల్గొనడం జరిగినది.

## పిసిపిఎన్‌డిటి చట్టంపై డాక్టర్స్

# అవగాహన కలిగి ఉండాలి

**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం సమావేశ భవనం లో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్య అధికారులకు వివిధ స్కానింగ్ సెంటర్స్ డాక్టర్స్ కు గర్భస్థ పిండ లింగా నిర్ధారణ నిషేధిత చట్టంపై ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న డాక్టర్స్ సిబ్బంది అలాగే ప్రవేట్ ఆసుపత్రిలో డాక్టర్స్ వారి సిబ్బంది తప్పనిసరిగా పిసిపి ఎన్టిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అలాగే స్కాన్ సెంటర్స్ లో ఎట్టి పరిస్థితుల్లో సెక్స్ ఎంపిక చెప్పకూడదని అలాగే ప్రోత్సహించకూడదని తెలిపారు .ఈ రోజులలో ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుంటున్నారని కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అన్న నినాదంతో ప్రజలనుమేలుకొలుపుతున్నదని ఆడ మగ ఇద్దరూ సమానమేనని అందరం భావించాలని తెలియజేశారు. ఈ శిక్షణ నందు కర్నూల్ ట్రైనింగ్ సెంటర్ నుండి వచ్చిన ఈ నాగరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై పూర్తి అవగాహన కల్పించారు .అలాగే ఉమెన్ అండ్ చైల్డ్ సిడిపిఓ శ్రీదేవి ,కృష్ణమాచారి పాల్గొని ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను వివరించారు .ఈ కార్యక్రమంలో డి సి హెఛ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ ,పట్టణ డి యస్ పి శ్రీనివాసులు ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్ ,డాక్టర్ అనుపమ జీన్స్ ,డాక్టర్ నారాయణస్వామి ,డాక్టర్ రవిశంకర్ ,డెమో త్యాగరాజు ,డిప్యూటి హెఛ్ ఈ ఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి




## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**బాపట్ల – నవభూమి :** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని బాపట్ల పట్టణ ఎస్సై చంద్రావతి తెలిపారు.బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శనివారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని ద్విచక్ర వాహనదారులకు సుచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు.డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడిన,మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసుల నమోదుకు వెనుకాడే ప్రసక్తే లేదన్నారు.


బాపట్ల పట్టణ ఎస్సై చంద్రావతి

# సింహాచలం దేవస్థానం భూముల ఆక్రమణ తప్పు

### ఆక్రమించి కట్టిన 12 వేల ఇళ్లను ప్రభుత్వం ఎలా రెగ్యులర్ చేస్తారు ?

### జాతీయ కన్వీనరు చలమల సత్యనారాయణ

### కూటమి ప్రభుత్వంపై చలమల ఆగ్రహం




**దెందులూరు** ప్రసిద్ధిగాంచిన సింహాచలం దేవాలయం భూములు ఆక్రమించుకోవడమే పెద్ద తప్పుని ఈ తప్పుని సరిదిద్దాల్సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సరిదిద్దక పోగా ఆక్రమించుకున్న 12,000 మంది ఇళ్లకు రెగ్యులర్ చేస్తామని తీసుకున్న నిర్ణయం తప్పని తెలిసినా సిటిజన్ రైట్స్ అండ్ రెస్పాన్సిబిలిటి సంఘం జాతీయ కన్వీనరు చలమల సత్యనారాయణ బిజెపి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంపైఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గాలాయగూడెంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ హిందూ దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములను ఆక్రమించుకున్న వారిలో ముస్లింలు, క్రిస్టియన్లు తోపాటు దేవుడిని నమ్మని వారు సైతం ఉంటారని వారందరికీ దేవాలయ భూములు ఆక్రమించుకుంటే ఆ నిర్ణయం సరైనదేనని ప్రభుత్వం సమర్థించటం , ఆక్రమణలు రెగ్యులర్ చేస్తానని నిర్ణయం చేయడం తప్పని ,ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని విహెచ్పి జాతీయనాయకత్వానికి,సనాతనబోర్డుకు,బిజెపి అధిష్టానానికి, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడిగారికి లిఖితపూర్వకంగా, ఇ మెయిల్ , ఫ్యాక్సులోనూ, ఫోన్లోను ఫిర్యాదు చేస్తామని సత్యనారాయణ అన్నారు. ఈ భూములను ప్రభుత్వం రెగ్యులర్ చేస్తే రాష్ట్రంలో అన్ని దేవాలయ భూములు ఆక్రమణకు గురవుతాయని, ఇళ్ళ నిర్మాణం జరుగుతుందని, ఇక మన రాష్ట్రంలో గుడులు తప్ప గుడిమాన్యాలు,గుడి భూములు ,సాగు ఆదాయాలు, పూజారుల, దేవాలయాల పోషణ ,సనాతన ధర్మం మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ,ఈ విధానం ముమ్మాటికి తప్పేనని ఆయన అన్నారు. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా హిందువులలో చైతన్యంవచ్చి ఇటీవలే విజయవాడలో విహెచ్పి నేతృత్వంలో హైందవశంఖారావం విజయవంతంతం తరువాతకూడా, బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయంతీసుకోవడం దురదృష్టకరం,వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండుచేసారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే హిందువుల ఆగ్రహానికి గురికావల్సివస్తుందని హెచ్చరించారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ స్టేట్

### జనరల్ సెక్రటరీ ( ఆర్టిఐ విభాగం ) మట్టా వెంకటేశ్వరరావు నియామకం

### మానవుల హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో చేస్తా స్టేట్ జనరల్ సెక్రటరీ ఆర్టిఐ మట్ట వెంకటేశ్వరరావు వెల్లడి



**దెందులూరు. ఫిబ్రవరి 1 నవభూమి** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఏపీ స్టేట్ జనరల్ సెక్రటరీగా. ఆర్టీఐ విభాగం ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామస్తులు. జై గౌడ సేవ సంఘం రాష్ట్ర నాయకులు మట్ట వెంకటేశ్వరరావు నియమిత్రులయ్యారు. ఈ మేరకు శనివారం కమిషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ హెచ్ ఏం డి ముజాహిద్ లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన మట్టా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నీతి నిజాయితీలతో చిత్తశుద్ధితో సంఘం అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తానని సంఘం లక్ష్యాలు కనుగొనంగా నీతి నిజాయితీలతో పనిచేసి అందరి మనల్ని పొందుతానాని అన్నారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ స్టేట్స్ సెక్రటరీ నూతి రవీందర్ గౌడ్ మట్టా వెంకటేశ్వరరావు ను అభినందించారు

## ఏలూరు గోదావరి కాలవపై

# ఆక్రమణలు ఆగేనా

◆ పెద్ద పెద్ద చెట్లను సైతం కొట్టి వేస్తున్న అగంతకులు ◆ రోజు రోజుకి తగ్గిపోతున్న గోదావరి కాలువ వెడల్పు








**దెందులూరు .నవభూమి** దెందులూరు మండలంలో అత్యంత కీలకమైన ప్రధానమైన ఏలూరు గోదావరి కాలువ రోజురోజుకి ఆక్రమణ దారుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. దానికి తోడు 40. 50 సంవత్సరాల వయసు కలిగిన పెద్దపెద్ద చెట్లను సైతం కొంతమంది ఇరిగేషన్ లస్కర్ల ఉద్యోగుల సహకారంతో గోదావరి కాలువ గట్లను చెట్లను కొట్టివేసుకుని అమ్మేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు భీమడోలు నుండి గుండుగోలు జంక్షన్ సింగవరం వద్ద పెద్ద ఎత్తున కాల్వ గట్టున సర్వీసింగ్ పాయింట్ హోటల్ టైర్ల కొట్టు బడ్డీ కొట్టు టీ కొట్టు నిలిచాయి దెందులూరు జాతీయ రహదారి నుండి కొవ్వలి వచ్చే అడ్డ రోడ్డు వద్ద కాలు ఆక్రమించి ఇటుకల బట్టీలు పశు వులకు జాడులు గడ్డి గడ్డి వాము లు షెడ్డు లు సైతం ఏర్పాటు చేసుకుని దజ్జాగా అనుభవిస్తున్నారు. 1988 సంవత్సరంలో దెందులూరు గ్రామానికి చెందిన కొంతమంది పేదలకు అప్పటి ప్రభుత్వం చెట్టు పట్టా పథకం కింద కొంత భూమిని మొక్కలు పెట్టుకునేందుకు అందించింది. ఆ భూమిలో సైతం కొంతమంది అక్రమార్కులు భూమిని స్వాధీన పరుచుకుని పెద్ద పెద్ద చెట్లను కొట్టివేస్తున్నారని దెందులూరు గ్రామానికి చెందిన కొంతమంది దెందులూరు ఎంపీడీవో మరియు జలవనరుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి గోదావరి కాలపై ఆక్రమణలు తొలగించాలని రైతులు రైతు సంఘం నాయకులు. ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు సాగునీటి వినియోగదారు సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు రైల్వే స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే ఏ విధమైన కేసులు నమోదవుతాయో అలాగే రైతులకు చాలా ప్రాధాన్యత కలిగిన ఇరిగేషన్ సాగునీటి కాలువ గట్లను ఆక్రమించిన వారిపై ఆ విధమైన కేసులు నమోదయ్య విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే ఈ ఆక్రమాలు తొలిగే అవకాశం ఉంటుంది. దీంతోపాటు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామాల అభివృద్ధికి డ్రైనేజీలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి ఇస్తే పంచాయతీ వారికి అవగాహన లేక డ్రైనేజీ నీటిని తోరలు ఏర్పాటు చేసి మురుగునీటిని పంట కాలవలో కలపడం వలన అటు నీరు కలుషితం అవుతుంది ఇటు పంట దెబ్బతిని కాలువ కూడా ఇబ్బంది పడుతుంది కాబట్టి డ్రైనేజీ తూములను ఏర్పాటు చేసినటువంటి కాలువల ద్వారానే మురుగు కాలువలోకే ఆ నీటిని వదిలే విధంగా చర్యలు తీసుకోవాలి. దీంతోపాటు గోదావరి కాల్వ ద్వారా సాగునీరు ప్రతి రైతుకు అందాలన్నా నీటి శౌర్యం తగ్గాలన్న నెలకు ఒక్కసారి తప్పనిసరిగా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ స్థాయి అధికారి గోదావరి కాలవలో ప్రారంభం నుండి కాల్వ చివరి వరకు బోటులో ప్రయాణిస్తే చివరి రైతు వరకు సాగునీరు అందుతుంది. దయచేసి అందరూ ఆలోచించి సాగునీటి కాలువ గట్టును కాపాడాలని ఆక్రమణదారులు వ్యర్థాలను కాలువలకు వదలకుండా చర్యలు తీసుకోవాలని సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు కోరారు



## ఘనంగా శ్రీ రాజరాజేశ్వరి సమేత

# శ్రీ రామలింగేశ్వర స్వామిల 8వ వార్షికోత్సవం

**కోసిగి ఫిబ్రవరి 1నవభూమి** కోసిగి మండలం దుద్ది గ్రామ పొలిమేరాల్లో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి సమేత, శ్రీ రామలింగేశ్వర స్వామిల 8 వ వార్షికోత్సవం మహోత్సవ వేడుకలు ఆలయ ధర్మకర్త గుడిసె రామలింగప్ప మరియు వారి కుటుంబ సభ్యులు , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాజ యోగి శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి, గణపతి, నవగ్రహాలలో పాటు, ధ్వజ స్తంబంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఉదయం 5 గంటల నుండే శ్రీ గంగపూజ ,స్వస్తిపుణ్యాహ వాచనము గణేష్ పూజలు నిర్వహించి కల్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.అమ్మా వారికి స్వామి వారికి అభిషేక పూజలు, నవగ్రహశాంతి, శాంతి హోమం, ,మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. ఇందులో ఆలయ ధర్మకర్త గుడిసె రామలింగప్ప వారి కుటుంబసభ్యులు గుడిసె కృష్ణమ్మ, గుడిసె శ్రీరాములు, గుడిసె అమరేశ్ తదితరులతోపాటు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణ రెడ్డి ,కోసిగి టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి జక్కన గెని వెంకటేశులు, వక్రాని వెంకటేశులు, అరివిలి వీరేశ్ జ్ఞానేశ్ అర్జున్ హాలగుంద కోసిగయ్య,బసలదొడ్డి ఈ రన్న తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ వేడుకల్లో పెద్దఎత్తున దుద్ది, కోల్మ నపేట గ్రామపెద్దలు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో పార్వతీ పరమేశ్వర కళ్యాణం

**కోసిగి ఫిబ్రవరి 01 నవభూమి :** మండల కేంద్రం కోసిగి లో పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయంలో వేకుజామున నుంచి ఆలయ అర్చకులు వీరేష్ స్వామి, వేద పండితులు ఆదోనికి చెందిన గరుడాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి జలాభిషేకం, పంచామృత అభిషేకం, వెండి కవచ అలంకరణ గావించి మహా మంగళ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో వందలాదిమంది భక్తుల మధ్య పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేద మంత్రాలు పటిస్తుండగా మేళా తాళాలు శాస్త్రోక్త%శీ% గా కమనీయంగా కళ్యాణం నిర్వహించారు. కర్నూలు మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి నరసింహులు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వై ఆంజనేయులు, ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాతో సన్మానం చేశారు. జ్ఞాపికను అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజల్లో వందలాదిమంది భక్తాదులు పాల్గొన్నారు.









### వైన్ షాప్‌లో దొంగతనానికి పాల్పడిన

# ముద్దాయిలు అరెస్ట్

- 7 గురు ముద్దాయిలు అరెస్ట్
- రూ.1,59,130ల విలువ గల 433 మద్యం బాటిళ్లు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడిరచిన చీరాల డిఎస్పీ మోయిన్



**బాపట్ల – నవభూమి :** అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతి వైన్‌లో 337 మద్యం బాటిళ్లు,బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకం తల్లి వైన్ షాపులో 96 మద్యం బాటిళ్లు,రూ.10,000 నగదు,సెల్ ఫోన్ సోమవారం జరిగిన దొంగతనం కేసులో పోలీసులు కేసును చేదించి ముద్దాయిలను పట్టుకున్నారు.ఈ సందర్భంగా శనివారం చీరాల డిఎస్పి మోయిన్ కేసు వివరాలు వెల్లడిరచారు.మండూరి శ్రీరామ్,తూమాటి చరణ్,సిద్దాబత్తుల రామసాయి,పోలా వెంకట రెడ్డ,నక్కా లక్ష్మణ్‌రావు,షేక్ చిన్న ఫరీద్ బాషా,వేముల నాగరాజులను సింగరకొండ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి శనివారం ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ శ్రీరామ్,చరణ్ వినుకొండ పట్టణంలో నివాసము ఉంటూ ఆటో నడుపుకుంటూ లేదా బేల్దారు పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారన్నారు.వీరు చెడు వ్యసనాలకు అలవాటు పడి మద్యం సేవించడానికి,ఇతర జల్సాలకు డబ్బుల కోసం చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతుండేవారన్నారు.వినుకొండ పట్టణంలో, చుట్టుపక్క గ్రామాలలో దొంగతనాలకు పాల్పడితే దొరికిపోతామనే ఉద్దేశంతో గ్రామాలకు దూరంగా రోడ్డు ప్రక్కన ఉండే మద్యం షాప్‌లలో దొంగతనం చేయుటకు పథకం పన్నినారన్నారు.వీరితో పాటు ఆటోలు నడుపుకుంటు చెడు వ్యసనాలకు బానిసల్కెనపై వారు అందరు కలిసి సోమవారం రాత్రి 10:00 గంటలకు ఏపీ 07 సిబి 3636 కారులో వినుకొండ నుండి బల్లికురవ మీదుగా అద్దంకి వైపుకు రోడ్ ప్రక్కల షాపులను గమనించుకుంటూ వెళ్లారన్నారు.అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే ప్రక్కన గల మారుతీ వైన్ షాప్ వెనుక షట్టర్ గడ్డపారతో పగలకొట్టి అందులోని మద్యం బాటిల్స్ దొంగతనం చేశారన్నారు.రూ.2,37,630 విలువ గల 685 మద్యం బాటిల్స్‌ను కారులో పెట్టుకొని వెళుతూ బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో కొప్పెరపాడు గ్రామానికి దూరంగా వినుకొండ రోడ్‌లో అంకమ్మ తల్లి వైన్ షాప్ వద్ద కాపలాగా ఉన్న శామ్యూల్‌తో గొడవ పెట్టుకొని అతడి ఫోన్ లక్కోనగా వాచ్ మెన్ అక్కడ నుండి పారిపోయారన్నారు.షాప్ తలుపులు పగలగొట్టి లోపాలకి వెళ్లి 96 రూ.37,760లు విలువ బాటిల్స్‌ను దొంగిలించారన్నారు.ముద్దాయిల నుండి స్వాధీనం చేసుకున్న దొంగిలించిన సొత్తు :ముద్దాయిల వద్ద నుండి అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతినగర్ వద్ద మారుతి వైన్స్‌లో జరిగిన దొంగతనం కేసులో రూ.1,31,370 విలువ గల 337 మద్యం బాటిళ్లు,బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో రూ.17,660 విలువ గల 96 మద్యం బాటిళ్లు,మొబైల్ ఫోన్,రూ.10,000 నగదు మొత్తం రెండు కేసులలో కలిపి రూ.1,59,130లను స్వాధీనం చేసుకున్నరు.వీటితో పాటు నేరానికి ఉపయోగించిన గడ్డ పారను సీజ్ చెయ్యడం జరిగింది.అభినందన :అద్దంకి పోలీస్ స్టేషన్ సిఐ ఎ.సుబ్బరాజు,ఎస్సైలు షేక్ ఖాదర్ బాషా,కె.రవితేజ,ఏఎస్సై బి.వసంత్,హెడ్ కానిస్టేబుల్ జి.అంకమ్మరావు,కానిస్టేబుల్‌లు ఎం.వెంకట గోపయ్య,వి.బ్రహ్మయ్య,హోంగార్డులు జి.అంజి బాబు,కె.బలరాంలు కేసు ఛేదనలో విశేష కృషి చేసినందున జిల్లా ఎస్పీ తుషార్ డూడి వారిని ప్రత్యేకముగా అభినందించారు.

### అన్ని వర్గాలకు మేలు

# చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు

- ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎక్కువ తీసుకురావడంలో సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేశారు
- స్మాల్ స్కేల్ పరిశ్రమలకు అధిక నిధులు కేటాయించారు
- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** వికసిత్ భారత్ కు శ్రీకారం ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ప్రగతి ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని రూపుదిద్దు కొని ఉందని పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు నిధులు కేటాయించడంలో మన ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని ఎంపీ తెలియజేశారు.ఈసారి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు వాటి అనుబంధ సంస్థలకు పెద్ద ఎత్తున మొదటి ప్రాధాన్యతను కల్పించడం జరిగినది. ముఖ్యంగా పప్పు దినుసుల ఉత్పత్తి పెంచడానికి ప్రాధాన్యత కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజల కోసం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నది, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందడానికి సముచితా నిధులను కేటాయించినది.ఈసారికి కేంద్ర ప్రభుత్వం వైద్య కళాశాలలో సీట్లను పెంచడం ద్వారా ఎంతోమంది వైద్య వృత్తిని విద్యార్థులకు అభ్యసించడానికి ఎక్కువమందికి అవకాశాలు కల్పించిందని ఎం పీ తెలియజేశారు.స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ద్వారా పరిశ్రమలను అభివృద్ధి చెందడానికి కావలసిన నిధులను కేటాయించడం చాలా సంతోషంగా ఉందని ఎంపితెలియజేశారు.వైద్యశాస్త్రంలో దేశంలో క్యాన్సర్ నిర్మూలించడానికి ఈ బడ్జెట్లో ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసినది, ముఖ్యంగా 36 రకాల మందులపై పన్నులను తగ్గించినది. ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా 120 కొత్త విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించినది.పట్టణ అభివృద్ధి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందించడానికి ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూ కావలసిన నిధులను ఈ బడ్జెట్ లో ఏర్పాటు చేశారు.టాయ్స్ ఉత్పత్తిలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహాలను అందిస్తున్నది. అనేక సామాజిక సంక్షేమానికి కూడా ప్రత్యేక నిధులను కేటాయించినది.దేశానికి కావలసినంత రక్షణ శాఖకు , హోం శాఖకు ప్రత్యేక నిధులను కేటాయించి దేశ రక్షణ, అంతర్గత రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించినది. ఐటీ, టెలి కమ్యూనికేషన్,టెక్నాలజీ విద్య మొదలైన అనేక రంగాలకు ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులను కల్పిస్తున్నది. దేశంలో ప్రజలకు ఉపయోగపడేటువంటి పథకాల కి, ప్రభుత్వ సంక్షేమాలకి కావలసిన నిధులను కేటాయిస్తూ సామాజిక, ఆర్థిక, దేశ భవిష్యత్తుకు ఎప్పటికప్పుడు మార్పులు తీసుకువస్తూ బడ్జెట్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్రంలో ఎక్కువ మంది ప్రవేశపెట్టిన వారిలో మహిళ కావడం భారతదేశానికి నిదర్శనమని ఎంపీ స్పష్టం చేశారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అధికారంలోకి వచ్చాక ఒక్క సంతకంతో చంద్రబాబు నాయుడు రూ. వెయ్యి పెంచారు
- ముప్పవరం గ్రామంలో సామాజిక పింఛన్లను పంపిణీలో
- రూ.వెయ్యి పెంచేందుకు జగన్‌రెడ్డికి నాలుగేళ్లు పట్టింది
- దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేసిన
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





**అమరావతి,అద్దంకి ,ఫిబ్రవరి 1 నవభూమి** బడుగు, బలహీన వర్గాలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జె.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటూ సామాజిక పెన్షన్లలోనూ లబ్ధిదారులను జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు పింఛను వెయ్యి రూపాయిలు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చారని అన్నారు. వెయ్యి రూపాయిలు పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని అదే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన కేవలం ఒక్క సంతకంతోనే రూ. వెయ్యి పెంచారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పింఛన్లను కచ్చితంగా ఒకటో తారీఖనే పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. దేశంలోని మరే ఏ ప్రభుత్వం చేయని విధంగా 64 లక్షల మందికి పెన్షన్ ఇచ్చి వారి జీవితాల్లో ప్రభుత్వం భరోసా నిపుతోందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం పెన్షన్ల పంపిణీ అనంతరం ముప్పవరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లికురవ మండలంలోని పలువురు దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా అందజేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి వివరించారు. వినతులను పూర్తిగా పరిశీలించి అర్జీదారులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అనంతరం ఒంగోలు రామ్ నగర్ ప్రాంతంలో నిర్మించిన ది ప్రకాశం జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ సొసైటీ భవనాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.







## పులి శరత్‌బాబు సేవలు శ్లాఘనీయం



**బాపట్ల–నవభూమి :** బాపట్ల మండలంలో పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారిగా పులి శరత్‌బాబు ప్రజలకు అందించిన సేవలు అత్యంత శ్లాఘనీయమైనవని బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు తెలిపారు.మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శరత్‌బాబు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో బాబురావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో వివిధ హోదాలలో 35 సంవత్సరాల పాటు వృత్తి పట్ల అంకిత భావంతో,నిజాయితీ నిబద్ధతతో,అవినీతిరహితంగా పనిచేసిన శరత్ బాబు ప్రజలకి,ప్రజా ప్రతినిధుల ఆధారాభిమానాలను విశేషంగా చూరగొన్నారని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన పెంచే కార్యక్రమాలలో పాల్గొని సేవ చేస్తానని శరత్‌బాబు తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు,మండల ప్రజా పరిషత్తు సిబ్బంది,అభిమానులు,బంధువులు,శరత్‌బాబు పద్మలత దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మోహనరావు,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు,పరిపాలన అధికారి జె.బి.ఎస్ రజిని,పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,పులి వాసు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపిని కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల–నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తాని శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి,పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






## వీరవిల్లి అగ్రహారానికి ఉత్తమ పంచాయితీ అవార్డు

**మాడుగుల ఫిబ్రవరి 1 నవభూమి** మాడుగుల : మండలం లోని వీరవిల్లి అగ్రహారం పంచాయితీ కి ఉత్తమ పంచాయితీ గా జిల్లా పంచాయితీ రాజ్ శాఖ వీరవిల్లి ని ఉత్తమ పంచాయితీ గా ఎంపిక చేసి , ఢిల్లీ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రి రాజీవ్ రజనీ సింగ్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నట్లు గ్రామ సర్పంచ్ కామలక్ష్మి ఈశ్వరరావు లు శనివారం తెలిపారు.ఈ అవార్డు ను కేంద్రం ప్రవేశపెట్టిన స్కీమ్స్ లో 90 శాతం పూర్తి చేసినందుకుగాను జిల్లా పంచాయితీ రాజ్ శాఖ ఈ అవార్డు కు ఎంపిక చేసింది అని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు.



## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతి,యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.. సుమారుగా 50 పైగా కంపెనీలు 2000 పైగా ఉద్యోగాల కల్పన.టెన్త్, ఇంటర్, ఏదైనా డిగ్రీ గల వారందరూ అర్హులు.పోస్టర్ లో ఇచ్చిన %ు=% కోడ్ ని స్కాన్ చేసి మీ డీటెయిల్స్ తో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోగలరు..తేదీ 16.02.2025 ఆదివారం ఉదయం 09.00 గంటలకు మీ సర్టిఫికెట్స్ తో పల్లె క్యాంపు కార్యాలయం పుట్టపర్తి లో హజరు కావాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యేసుక్రీస్తు సువార్త మహాసభలలో పాల్గొని దైవాశీస్సులు పొందండి

### పాస్టర్ జాన్ వెస్లీ






**దెందులూరు. ఫిబ్రవరి 1 నవభూమి** ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలోని కృపా క్షేత్రములో నేటి నుండి నాలుగు రోజులపాటు యేసుక్రీస్తు సువార్త మహాసభలు వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ మహా సభలలో పాల్గొని దైవాశీస్సులు పొంది సుఖ, సంతోషాలతో జీవించాలని పాస్టర్ పి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దైవజనులు పి యోహాను, సత్యకృప లు మాట్లాడుతూ గత 49 సంవత్సరాలుగా యేసుక్రీస్తు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఈ మహాసభలను నిర్వహిస్తున్నామ న్నారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా దైవవరం కలిగిన అనేకమంది దైవజనులతో వాక్య పరిచర్య చేయడంతో పాటు, అద్భుతమైన స్తుతి ఆరాధన, హృదయాలను కదిలించే వర్తమానాలు, రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడునని తెలిపారు. ఈ మహాసభలకు విచ్చేసే భక్తులందరికీ ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేసామన్నారు. ప్రజలందరూ ఈ మహాసభలలో పాల్గొని కరుణామయుని కృపా కటాక్షములు పొంది సుఖ సంతోషాలతో జీవించి ఆ దేవాది దేవునికి మహిమ కలుగునట్లు ప్రార్థించాలన్నారు. ఈ మహాసభలలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం గాయకులచే అద్భుతమైన స్తుతి ఆలాపనలు ఆలపించి ఆ దేవాది దేవుని మహిమ పరచబడునని తెలిపారు. ఈ అద్భుత అవకాశాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

# భవన నిర్మాణానికి కృషిచేస్తా




ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల-నవభూమి :** బాపట్ల జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు.అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కార్యాలయంలో శనివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే,కూటమి నాయకులు,పాత్రికేయులతో కలిసి డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించారు.సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్తలు పంపుకునేందుకు అవసరమైన కంప్యూటర్‌ను అసోసియేన్‌కు ఎం.ఎస్ సాఫ్టేర్ అధినేత ఎం.శేషుకృష్ణ అందించటం సంతోషదాయకమన్నారు. అదేవిదంగా మరికొన్ని కంప్యూటర్లు,వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు.అద్దె భవనానికి సంబందించిన అద్దెను వేగేశన ఫౌండేషన్ ద్వారా తానే చెల్లిస్తానని చెప్పారు.అనంతరం కంప్యూటర్‌ను అందజేసి కూటమి ప్రభుత్వం పాత్రికేయులకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ,తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యకులు పమిడి బాస్కరరావు,టీడీపీ పట్టణ అధ్యక్షుడు అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,ముక్కామల సాంబశివరావు,సీనియర్ నాయకులు మందపాటి ఆండ్రేయ,పల్లం సరోజనీ, కూచిపూడి ర%ఖ%న్సీరాణి,హేమలత,నజ్యా,దగ్గుమల్లి రాణి,అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమించెయ్!

**రాజానగరం- నవభూమి :** చెరువులు చూస్తుంటే గుండె చెరువైపోతోంది.. ఎందుకంటే ఆక్రమణలు లేని ఒక చెరువైనా ఉందా అంటే అనుమానమే.. గత వైసీపీ ప్రభుత్వం భూస్వాముల భూములు ఎలా ఉన్నాయో సర్వే చేసింది కానీ.. చెరువులు పరిస్థితి ఎలా ఉందో సర్వే చేయలేదు.. చేసుంటే తెలిసేది ఆక్రమణలన్నీ అక్కడే ఉన్నాయని.. గత ప్రభుత్వంలోనే చాలా మందికి ఇళ్ల స్థలాలు కూడా ఇచ్చేశారు.. అయినా నేటికీ చెరువులన్నీ ఆక్రమణల మధ్యనే ఉన్నాయి. రాజానగరం నియోజకవర్గంలోనే పదుల సంఖ్యలో చెరువులు ఉన్నాయి.ఈ చెరువులదీ ఇదే పరిస్థితి.. ఇకనైనా అధికారులు ఆక్రమణలో ఉన్న చెరువులపై దృష్టి సారించాల్సి ఉంది. దాతల ఆశయం నీరుగారిపోతోంది.. కళ్లెదుటే చెరువులు మాయమైపోతున్నాయి.. నిన్నటి వర కూ ఇక్కడ చెరువు ఉండాలే అనేలా ఆక్రమిం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా తాగు, సాగునీటి చెరువులు అన్యాక్రాంతమైపోతున్నాయి. ఒక ప క్క అభివృద్ధి ముసుగులో అక్రమ మట్టి తవ్వ కాలు, మరోపక్క అక్రమ కట్టడాలతో చెరువులు కుచించుకుపోతున్నాయి. అయినా చెరువులను కబ్జా కోరల నుంచి రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభు త్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో చేప పిల్లల విడుదలకు సన్నాహాలు చే స్తుంది.. ఈ నేపథ్యంలో చెరువుల విస్తీర్ణంపై సర్వే చేయించి ఆక్రమణల భరతం పట్టాల్సి ఉంది.చెరువుల ఆక్రమణ..రాజానగరం మండలం నందరాడ పరి ధిలో అడుసుమిల్లి వెంకయ్యచెరువు (ఏవీ ట్యాంకు) 566 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.దీనిలో నరేంద్ర పురం పంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 110లో 188.74 ఎకరాలు, నందరాడ పరి ధిలో సర్వే నంబరు 376లో 377.31 ఎకరాల్లో ఉన్న ఏవీ ట్యాంకు నేడు స్వరూపం కోల్పోయి బక్క చిక్కపోయింది. చెరువు గర్భంలో విలువైన భూమిని కొంతమంది సాగు చేసుకుంటుం డగా..మరికొందరు విలువైన మట్టిని రాత్రీప గలు తేడా లేకుండా దోచుకుంటున్నారు. దివా న్చెరువులోని తాగునీటి చెరువుగా ఉన్న ఊర చెరువును ఉపాధి హామీ ప?థకంలో లక్ష లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసినా ఫలి తం లేకపోయింది. సర్వే నెంబరు 1.194లో 5.86 ఎకరాలు,195లో 2.00 ఎకరాలు విస్తీర్ణంలో ఊరచెరువు ఉంది. సర్వే నెంబరు 244లో 10 ఎకరాలు కొత్తచెరువు, సర్వే నెంబరు 283లో 9.52 ఎకరాలు కంచిమూర్తులా చెరువు, సర్వే నెంబరు 315లో 15.22 ఎకరాలు కోలమూరు చెరువు, సర్వే నెంబరు 52లో 8.18 ఎకరాలు పెద్ద చెరువు, సర్వే నెంబరు 53లో 20.24 ఎక రాలు, సర్వే నెంబరు 73లో 3.21 ఎకరాలు యండ్రావారి చెరువులు రికార్డుల్లో నేటికి కూడా నమోదై ఉన్నప్పటికి సహజ సిద్ధం ఆక్రమణల చెరులో కొట్టుమిట్టాడుతున్నాయి. రాజానగరం మండలం ముక్కినాడ పంచాయతీ పరిధిలో ఆక్ర మణకు గురైన చెరువులను పరిరక్షించా లని కోరుతూ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ ఇటీవల రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల రాజా నగరం లో కలెక్టర్ పి.ప్రశాంతి నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో నందరాడ చెరు వును ఆక్రమణల నుంచి కాపాడాలని రైతాం గం విన్నవించుకున్నారు.నియోజకవర్గమంతా ఇంతే..నియోజకవర్గంలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల్లో వందలాది ఎకరాల విస్తీర్ణంలో తాగు,సాగునీటి చెరువులు ఉన్నాయి. చెరువుల అభివృద్ధి ముసుగులో గత వైసీపీ ప్ర భుత్వంలో విలువైన మట్టిని జగనన్న కాలనీ లు చదును పేరుతో వైసీపీ నాయకులు అక్ర మంగా తవ్వి జేబులు నింపుకున్నారు. కొన్ని చెరువులను ఆక్రమించేశారు.తాగునీటి అవస రా లకు వినియోగించే చెరువు గట్టుపై ఇప్పటికే ఎవ రికి వారు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేసి పక్కా భవన నిర్మాణాలు చేపట్టారు.చెరువుల ఆక్ర మణ లకు సంబంధించి సదరు గ్రామస్తులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఆక్ర మిత స్థలాల్లో నిర్మాణాలు పుట్టు కొస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు సాగు, తాగునీటి చెరు వులపై దృష్టి సారించి,చెరువు భూముల పరిరక్ష ణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ఈ శ్రమ్ నమోదుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలి



**బాపట్ల–నవభూమి :** ఈ శ్రమ్ నమోదుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.శనివారం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ సభ్యత్వ నమోదు గురించి జిల్లాస్థాయి కమిటీ మీటింగ్ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రతతో పాటు అంగవైకల్యం కలిగిన లేదా ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించబడుతుందన్నారు.కాబట్టి ప్రతి అధికారి తప్పనిసరిగా అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈ శ్రమ్ పోర్టల్‌లో సభ్యత్వ నమోదుకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లా సహాయ కార్మిక కమిషనర్ శివప్రసాద్ ఈ శ్రమ్ దాని యొక్క ప్రయోజనాలు,విధి విధానాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్స్ సాయి జ్యోతి,అబ్రహం,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు, మహిళలకు, పేదలకు లబ్ధి చేకూరే బడ్జెట్ ప్రవేశపెట్టారు

### ప్రధాని నరేంద్ర మోడీకి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు

### బిజెపి నేత సంధి రెడ్డి శ్రీనివాసులు



**అనంతపురం ఫిబ్రవరి 01 నవభూమి** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోకసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు స్పష్టం చేశారు.ప్రజల అనుకూల , ప్రగతిశీల బడ్జెట్‌ను సమర్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గాసారథ్యంలోని వికషిత భారత్ దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ఇది మహిళలు, పేదలు, యువత రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుంది, ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపును ఇచ్చింది . ఈబడ్జెట్‌ను స్వాగతిస్తున్నామని బిజెపి నేత సంది రెడ్డి శ్రీనివాసులు తెలిపారు.

# హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితం

### ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సేఫ్టీగా గమ్యం చేరండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంత పురం ఫిబ్రవరి 01 నవ భూమి** హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సేఫ్టీగా ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ప్రమాద ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని కోరారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్ ధరించని వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక



**మాడుగుల ఫిబ్రవరి 1 నవభూమి** : మండలం లోని జంపెన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం లో జిల్లా గవర్నర్ కె.పూర్ణిమ పర్యవేక్షణ లో వీరవిల్లి రూరల్ వాసవి క్లబ్ నూతన పాలకవర్గ ఎన్నికలు శనివారం నిర్వహించారు. వీరవిల్లి రూరల్ వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎస్.సత్యారావు , కోశాధికారి గా కె. శ్రీను , కార్యదర్శి గా కె.సాంబమూర్తి ఎంపికయ్యారు. అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీను నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం లో భక్తులు నూతన పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి




**మాడుగుల ఫిబ్రవరి 1 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం ఏపి కాంట్రాక్టు ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన లక్ష్మణ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వేతనాలు ఇస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంట్రాక్టు ఎంప్లాయీస్ తదితరులు పాల్గొన్నారు.ల

# కల్యాణోత్సవంలో జాగ్రత్తలు పాటించాలి




**అమలాపురం. ఫిబ్రవరి1. నవభూమి.** అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో నిర్వహించే గజమాలయాత్ర లో ఏ విధమైన అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని అమలాపురం ఆర్డీవో కే మాధవి సూచించారు. ఈ మేరకు యానం నుంచి అంతర్వేది వరకు జరిగే గజమాల యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై ఆమె కమిటీ సభ్యులతో పోలీసు అధికారులతో అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని ముందస్తు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో రాజోలు. అమలాపురం .ముమ్మిడివరం. సిఐలు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సీఎం హామీలపై అధికారులకు జెసి.నిశాంతి ఆదేశాలు

**అమలాపురం. ఫిబ్రవరి1. నవభూమి.** గత ఏడాది ఆగస్టు 23వ తేదీన కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పర్యటనలో సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీ,ల కోసం త్వరతగతిన హామీలు అమలుపై అధికారులు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అధికారులకు సూచించారు. ఈ మేరకు అమలాపురంకోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లాస్థాయి అధికారులతో శనివారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం హామీల అమలపై వారితో చర్చించి పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మంత్రి ఆదేశాలతో విచారణ చేపట్టిన గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు

**మణికేశ్వరం, ఫిబ్రవరి 1 నవభూమి** గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామమైన మణికేశ్వరం గ్రామంలో శనివారం విచారణ చేపట్టిన గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు నాగేశ్వరి, శ్రీదేవి లు పలువురిని విచారించారు ఇటీవల మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను గ్రామస్తులు కలిసి 2019 తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరైన నివేశ స్థలాల పట్టాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అంతేకాక గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి నివేశ స్థలాలు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని సంబంధిత గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులను ఆదేశించిన మంత్రి, దీంతో శనివారం మణికేశ్వరంలో పలువురిని విచారించారు. అర్హులై %బాజూ% సర్వేలో నమోదైన ప్రతి ఒక్కరికి నివేశ స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా,బడావలి,మేకల ఆదినారాయణ,రఫీ,మాధ్యూస్,ఈసువలి, సుధాకర్ రెడ్డి, విఆర్వో, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



